జాతీయస్థాయిలో పతకాలు సాధించిన ఏయూ విద్యార్థులు

విశాలాంధ్ర-విశాఖపట్నం: జాతీయస్థాయిలో నోయిడాలోని అమిటీ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన యువజన ఉత్సవాలలో అందరు విశ్వవిద్యాలయం తరఫున పాల్గొన్న ఇద్దరు విద్యార్థులు పతకాలు సాధించారు. ఏయూ ఫైన్ఆర్ట్స్ విభాగంకు చెందిన బి.గోపీచంద్, జి. దీక్షిత లు ఏయూ తరఫున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. క్లే మోడలింగ్ విభాగం లో గోపీచంద్ మూడవ స్థానాన్ని, రంగోలి లో దీక్షిత నాలుగవ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు అభినందించారు. జాతీయ స్థాయిలో భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రతిభను చూపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఏ.నరసింహారావు తన కార్యాలయంలో అభినందించారు.

మూత్రపిండాల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టండి

– కలెక్టర్ హరేంద్ర ప్రసాద్
– కిడ్నీల ఆరోగ్యంపై ఆర్కే బీచ్‌లోసైకత శిల్పంతో అవగాహన

విశాలాంధ్ర-విశాఖ సిటీ: మూత్రపిండాల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్ తెలిపారు. గురువారం ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఆధ్వర్యంలో నగరంలోని ఆర్కే బీచ్లో కిడ్నీల ఆరోగ్యంపై చెన్నై సైకత కళాకారుడు గజేంద్రన్ రూపొందించిన కిడ్నీ సైకత శిల్పాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేహంలో రక్తాన్ని శుభ్ర పరిచే కిడ్నీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మన దేహంలో వ్యర్థాలను శుద్ధిచేసే అతి ముఖ్యమైన విధిని కిడ్నీలు నిర్వహి స్తాయని చెప్పారు. అతి ముఖ్యమైన కిడ్నీలను అత్యంత ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. దీనికోసం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచు కోవాలన్నారు. మన శరీరం బయట కనిపించే అవయవాలు ఎలా ఉన్నాయో? మన కంటికి కనిప స్తాయన్నారు. కానీ మన శరీరం లోపల ఉండే అవయవాలు ఎలా ఉన్నాయో? మనకు తెలియదన్నారు. అందుకే మన శరీరంలోని అంతర్గత అవయవాల పని తీరు పట్ల జాగ్రత్త వహించాలన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో అవసరమైన వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ పన్ను ఉన్నప్పుడు దాని విలువ తెలియదని, అది ఊడిపోయాక మాత్రమే దాని విలువ తెలుస్తుందన్న సామెత తన స్వరాష్ట్రమైన పశ్చిమ బెంగాల్లో ఉందన్నారు. ఇదే విధంగా కిడ్నీలు బాగా పనిచేసినన్ని రోజులు ఆరోగ్యం బాగానే ఉంటుం దన్నారు. అవి చెడిపోతేనే వాటి విలువ తెలుస్తుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కిడ్నీల ఆరోగ్యం కోసం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా హైపర్ టెన్షన్, డయాబెటిస్ లను అదుపులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హాస్పిటల్ డాక్టర్ అమిత్ సాప్లే మాట్లాడుతూ 'మీ కిడ్నీలు బాగున్నాయా? త్వరగా గుర్తించండి, కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి' అనేది ఈ సంవత్సరం ప్రపంచ కిడ్నీ డే థీమ్ అన్నారు. సీరం క్రియాటినైన్, అల్ట్రా సౌండ్ టెస్ట్, యూరిన్ ఎగ్జామినేషన్ తదితర సాధారణ పరీక్షల ద్వారా కిడ్నీ వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం తీసుకోవాలన్నారు. కిడ్నీల ఆరోగ్యంపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. కిడ్నీ వ్యాధులపై అవగాహన కల్పించి, తగిన చర్యలు తీసుకునేలా ప్రజలలో స్ఫూర్తిని నింపడంలో భాగంగా ఇది ఒక సృజనాత్మక ప్రయత్నం అన్నారు. ఈ సైకత శిల్పం ప్రజలకు స్ఫూర్తినిచ్చి, వారు కిడ్నీ ఆరోగ్యం గురించి మరింత తెలుసుకోవడానికి, అవసరంలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నా మన్నారు.

ఆకట్టుకున్న సైకత శిల్పం

ప్రపంచ కిడ్నీ డేను పురస్కరించుకొని చెన్నైకి చెందిన కళాకారుడు గజేంద్రన్ రంగు రంగుల సైకత శిల్పం రూపొందించారు. కిడ్నీల పనితీరు, వాటిని పరీక్షించుకోవాల్సిన అవసరం, కిడ్నీ అనారోగ్య నివారణపై ప్రధానంగా చెప్పారు. దీన్ని స్థానికులతో పాటు పలువురు పర్యాటకులు కూడా ఆసక్తిగా చూశారు. ఆరోగ్య అభిలాషులు ఈ సైకత శిల్పాన్ని సందర్శించారు. ఈ సృజనాత్మక కళ ద్వారా కిడ్నీ ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు, హాస్పిటల్ యూరాలజిస్ట్ డాక్టర్ పీ శ్రీధర్, నెఫ్రాలజిస్టులు డాక్టర్ ఉదయ్ దీపక్ గజారే, డాక్టర్ వైష్ణవి, సిబ్బంది పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన, నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి కె.సుబ్బా రావు, ప్రధాన అర్చకులు అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆదేశాల మేరకు పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు పర్యవేక్షణలో అర్చక స్వాములు వేకువ జామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపము లో వేదికపై అధిష్టింపజేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన ఆర్జిత సేవలు నేత్రపర్వంగా జరిగాయి. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని మండపంలో అధిష్టింప జేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కంచరపాలెం మార్కెట్ వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని సీపీఐ వినతి

విశాలాంధ్ర-విశాఖ: కంచరపాలెం మార్కెట్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సిపిఐ నాయకులు ట్రాఫిక్ సీఐకు గురువారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ ఉత్తర నియోజకవర్గం కార్యదర్శి పాత్రపిల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ కంచరపాలెం మార్కెట్ వర్తక సంఘం (ఏఐటియుసి) ఆధ్వర్యంలో నడుస్తున్న మార్కెట్లో కూరగాయలు, చేపలు, మాంసం ఇతర వ్యాపారాలు చేసుకుంటూ మూడు దశాబ్దాలుగా పలువురు జీవనం సాగిస్తున్నారన్నారు. మార్కెట్లోకి వచ్చే కొనుగోలు దారులు పార్కింగ్ ఇబ్బందిగా ఉందని, దీని వల్ల వినియోగదారులు మార్కెట్టుకు రావడానికి కష్టమై మానేస్తున్నారని, అందువల్ల వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిని వ్యాపారాల జీవనోపాధి దెబ్బతింటోందని అన్నారు. పళ్ల బళ్ళ వ్యాపారం చేస్తున్న తోపుడు బళ్ళ వ్యాపారస్తులకు గతంలో బ్రిడ్జి కింద జీవీఎంసీ స్థలం కేటాయించినా వారు ఈ మార్కెట్ ఎదురుగా ఉన్న పార్కింగ్ స్థలం వద్దకు తోపుడు బళ్ళను తీసుకొచ్చి శాశ్వతంగా ఉంచేయడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడటమే కాకుండా మార్కెట్లో ఉన్న వ్యాపారులలు వ్యాపారాలు జరగక ఇబ్బంది పడుతున్నారన్నారు. అక్కడ ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి పళ్ళ వ్యాపారులను వారికి కేటాయించిన స్థలాలకు తరలించాలని కోరారు. దీనిపై సీఐ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ కంచరపాలెం శాఖ కార్యదర్శి వాసుపల్లి, కంచరపాలెం మార్కెట్ సిపిఐ శాఖ కార్యదర్శి హరిత, మార్కెట్ యూనియన్ సభ్యులు నూకాలమ్మ, రవి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం
ఇద్దరు మృతి

విశాలాంధ్ర-గాజువాక: విశాఖ గాజువాక నియోజకవర్గం కూర్మన్నపాలెం జాతీయ రహదారి ఆర్టీసీ డిపో ఎదురుగా గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భారీ టిప్పర్ వాహనాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనదారులు కింద పడిపోయారని, అదే సమయంలో వెనకనుంచి వస్తున్న ఆర్టిసి బస్సు వాళ్ల తలపై నుంచి వెళ్లిపోవడం తో ఘటనా స్థలంలోనే చనిపోయారని తెలుస్తోంది. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతి దేహాలని కేజీహెచ్ కి తరలించారు. మృతులు ఎవరనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

15న మైనారిటీ వర్గాల జాబ్ మేళా

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్, స్కిల్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వారి ద్వారా 14వ తేదీన జరగవలసిన జాబ్‌మేళా ను 15 శనివారంకి మార్చడమైనదని కార్యనిర్వహక సంచాలకులు ఓ ప్రకటనలో తెలిపారు. "విశాఖ జిల్లాలో" ని మైనారిటీ వర్గములకు (ముస్లిం, క్రైస్తవ, సిఖ్, బౌద్ధ, జైన మొదలగు) చెందిన యువత కూడా ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగావకాశములను పొందగలరని పేర్కొన్నారు. శనివారం డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ - ఓల్డ్ ఐ.టి.ఐ జంక్షన్, కంచరపాలెం, విశాఖపట్నం నందు ఉ.9.00 నుండి సా.6.00 వరకు జాబ్ మేళా నిర్వహించబడునని తెలిపారు. అలాగే, అన్ని మైనారిటీ వర్గములకు చెందిన అనగా, ముస్లిం, క్రైస్తవ, సిఖ్, బౌద్ధ, జైన మొదలగు యువత తెలిపిన అర్హతను బట్టి https://naipunyam.ap.gov.in అను వెబ్ సైటు నందు రిజిస్ట్రేషన్ కాలమ్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని రెస్యూమ్ తో పాటు, విద్య అరహతా పత్రములు మరియు ఫార్మల్ డ్రస్ తో హాజరై ఈ సదవకాశమును సద్వినియోగము చేసుకొనవాలసినదిగా షంసున్నీసా బేగమ్, కార్యనిర్వాహక సంచాలకులు, మైనారిటీ కార్పొరేషన్ వారు తెలియజేసిన్నారు. ఈ జాబ్ మేలా కార్యక్రమములకు సంబందించిన ఇతర వివరములకు జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, డా. ధీన్ షాధిఖానా, ఓల్డ్ పోస్ట్ ఆఫీసు, విశాఖపట్నం వారిని స్వయముగా 9849901159, 8555868681, 0891-2502271 సంప్రదించవచ్చునన్నారు.

88వ వార్డులో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ సంబరాలు

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 88వ వార్డు, పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని పెద నరవ గ్రామంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వార్డు అధ్యక్షులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యులు కోలాహలం నడుమ, పారిశుద్ధ కార్మికులు చేత కేక్ కటింగ్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవానికి చాలా ప్రాముఖ్యత ఉందని, ప్రపంచంలో ఏ పార్టీకి లేని 100 శాతం గెలుపు శాతం ఘనత జనసేన పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఒక యాక్టర్ గా, ప్రతిపక్ష నాయకుడిగా, ఇప్పుడు అధికార పార్టీ నాయకుడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అటు ప్రజలకి, ఇటు ప్రభుత్వాలకు వారధిలా నిలబడడం చూసి ఆ స్ఫూర్తితో తాము కూడా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. సొంత నిధులతో నరవ వార్డు సచివాలయ పారిశుద్ధ కార్మికుల పరికరాల కోసం 10 వేలు ఆర్థిక సాయం అందించానని తెలిపారు. రేపటి తరం భవిష్యత్తు కోసం జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ కు అండగా మనందరం నిలబడాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీరమహిళ వెంకటరత్నం, స్థానిక నాయకులు గల్లా శ్రీనివాస్, గంగు నాయుడు, సూరిబాబు, మళ్ళ తాతబాబు, లింగం వాసు, గవర రాజు, గవర శీను,ఓమ్మి అప్పలరాజు, ఎల్లపు రాము, మహేష్, నవీన్, కుమార్ మరియు జనసైనికులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాదం జరిగితే భాద్యులు ఎవరూ...?



విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం అగ్నిమాపక రక్షణ చర్యలు కనబడటం లేదు. జరగరాని ప్రమాదం జరిగితే భాద్యులు ఎవరూ...? అంటు భక్తులు ప్రశ్నిస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగితే పెద్ద మొత్తం లోనే ప్రాణనష్టం వాటిల్లే అవకాశం ఉంది. తమ దాక వస్తే గాని నొప్పి తెలియదన్నట్టు అగ్ని ప్రమాదం జరిగేదాక ఫైర్‌సేఫ్టి మేజర్స్ తీసుకునేలా కనిపించడం లేదు. హైరాజ్‌రిల్స్, డ్రమ్స్ అందు బాటులో ఉంచాలి. పైనుంచి కిందకు వచ్చే విధంగా అగ్నిమాపక పరికరాలు సమకూర్చుకోవాల్సి ఉంది. కానీ చాలమట్టుకు ఈ పరికరాలు అందుబాటులో ఉంచడం లేదని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రధాన దేవాలయం, స్వామివారి నిత్య నైవేధ్యాలు తయారి చేస్తున్న (పాకశాల) వంటశాల, నిత్యాన్నదాన భవనంలో ప్రసాదాలు, నిత్యాన్నదానంకు కావలసిన తయారి, దేవస్థానం కు సంబందించిన కేంద్ర గొదాము (ముడి సరుకులు) నిల్వ ఉంచుతున్న ప్రదేశం కూడాను. గతంలో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టి పైపులు, తదితర పరికరాలు నిర్వీరమైనాయి. పేరుకు మాత్రం ఫైర్ ఎస్టింగిషర్స్ (సిలిండర్) దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తాయి. ఒకవేళ అందుబాటులో సిలిండర్ ఉంటే ఏ కొద్దిపాటి ప్రమాదం జరిగినా ఆ సిలిండర్ (ఫైర్ ఏస్టింగిషర్స్) ఎలా ఉపయోగించాలో అధికారులకే తెలియదు. ఇక సిబ్బంది విషయం చెప్పనవసరం లేదాయె...!. నగరంలో ఉన్న ఫైర్ అధికారులు కూడా అధికారులకు కనీసం సలహా, సూచనలు చేస్తున్నట్లు ధాఖలాలు లేవు. ఎంత సేపు ఫైర్ అధికారులు, సిబ్బంది తమ పైస్థాయి అధికారుల దర్శనాలతో బిజినాయె. సంవత్సరానికి ఒక్కసారి అగ్నిమాక వారోత్సవాలు వస్తున్నప్పటికి ఎన్నడూ మాక్ డ్రిల్ చేసిన ధాఖలాలు లేవు. గతంలో ఆలయ ప్రాంగణం లోను, ప్రస్తుత నిత్యాన్నదాన భవనంలో ప్రసాదాల తయారి వద్ద, అన్నప్రసాదం తయారి వద్ద, షాపింగ్ కాంపెక్స్ ల వద్ద ప్రమాదం జరిగేందుకు అవకాశాలెక్కువ. కొండపైన, కొండకింద దుకాణ నిర్వాహకులకు గ్యాస్ సిలిండర్ వాడరాదు అన్న నిబంధలు ఉన్నప్పటికి గ్యాస్ సిలిండర్ వాడుక వలన సిలిండర్ పేలి పలుమార్లు దుకాణాలు పాటు అందులో ఉన్న సరుకు కాలి బూడిదైన సంగతి భక్తులకు, పాఠకులు తెలిసిందే. పైన తెలిపిన ప్రదేశాల్లో పలుమార్లు కుక్ (వంటలు వండేవారు) లకు ఎటువంటి ప్రమాదాలు చవిచూశారు. అదేవిధంగా కోవిడ్ సమయంలో అన్నదాన భవనంలో ఉన్న కేంద్ర స్టోర్స్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల సింహాద్రి అప్పన్న ఖజానాకు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిన సంగతి పాఠకులకు విదితమే. ఇటీవల నిత్యాన్న ప్రసాద శాల వద్ద గ్యాస్ సిలిండర్ లీకై గ్యాపైప్ లు, లోపల ఉన్న వాసర్ లు పూర్తిగా కాలిపోయాయి. ఆరోజు సమాచారం అందగానే సంబంధిత పర్యవేక్షణాధికారి వెళ్లి భారీ ప్రమాదం జరగకుండా లీకేజీని అదుపు లోనికి తీసుకు వచ్చారు. ఇకనైనా ఎటువంటి ప్రమాదమైన చెప్పి రాదు, అంత కంటె ముందు మనం ప్రమాదం జరగకుండా ఉండడానికి తీసుకోవలసిన రక్షణ చర్యలు అధికారులు తీసు కుంటారని భక్తులు ఆ సింహాద్రి నాధుని కోరుకుంటున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి
ఉక్కు జీఎం కుమార స్వామి

విశాలాంధ్ర-పెదగంట్యాడ: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్, ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్. కుమార స్వామి పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురువారం ఉక్కు నగరం లో గురువారం జరిగింది. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మహిళలు కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు జీ ఎం కుమార స్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు నేడు విద్య, ఉద్యోగ ,రాజకీయ రంగాల్లో రానిస్తున్నారని , మహిళలు మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి జి. ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉక్కు ఉద్యోగుల కుటుంబాలు ఈ వేడుకల్లో పాల్గొనడం శుభ పరిణామమని అన్నారు. ఇంకా ఈ వేడుకల్లో సంఘం ప్రతినిధులు ఎం.కె వి ఆర్ మోహన్ రావు, బి.వెంకటేశ్వర్లు , జి.మల్లేశం, ఎస్. బలరాం, పి.చంద్రకిరణ్, మహిళా ప్రతినిధులు ఎన్. సుభాషిణి, బి.వసంత, ఎం.లతాశ్రీ, జి.కవిత, పి.సునీత, ఎస్‌తారాబాయి, ఎం.కవిత పాల్గొన్నారు.

లేబర్ వెల్ఫేర్ సెంటర్లో పెన్షనర్ల సంఘ సమావేశం

విశాలాంధ్ర-తగరపువలస: గురువారం లేబర్ వెల్ఫేర్ సెంటర్లో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కాను రాంబాబు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి దామోదర్ బాబాజీ సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు ఉప అధ్యక్షులు చిల్ల అప్పారావు కోశాధికారి వంపాను సూర్యనారాయణ సీనియర్ నాయకులు సింగిడి అప్పారావు మొదలగు పింఛన్దారులందరూ పాల్గొని కొన్ని నిర్ణయాలు చేయడం జరిగింది. ప్రతి ఐదు సంవత్సరాలకి ఒకసారి పెన్షనర్ రివిజన్ చేయాలని మరియు పెన్షన్లు అందరూ ఒకటే అని 95 పెన్షనర్లు మరియు 20 14 వేరుగా ప్రభుత్వం చూపిస్తున్నారు ఆల్ పెన్షనర్స్ అందరూ ఒకటే అనే నినాదం పెన్షన్లు యొక్క అభిప్రాయం తెలియజేశారు. 18న విశాఖపట్నం పిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం దగ్గరకు ఆరోజు ఉదయానికే రావాలని అధ్యక్ష కార్యదర్శులు పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి జన్ దన్ యోజన ఖాతాలు ప్రారంభం



విశాలాంధ్ర-ఆనందపురం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆనందపురం మండలం వెల్లంకి టు గ్రామం లో ప్రధానమంత్రి జన్ దన్ యోజన ఖాతాలు కెనరా బ్యాంక్ బిజేపి మండల శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న వారందరికీ జన్ దన్ యోజన ఖాతాలు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు పిల్లా విజయ కెనరా బ్యాంక్ మేనేజర్ దాసరి శరత్ చంద్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఖాతాలు ద్వారా ఎంతో ఉపయోగముందని ఏటీఎం ద్వారా 2 లక్షలు భీమా సదుపాయం ఉందని,ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన, బీమా చేసుకోవడం వల్ల ఎంతోమంది నిరుపేద కుటుంబాలు లబ్ధి పొందుతాయని, గతంలో ఈ బీమా వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు,ఉపయోగపడిందని ప్రతి సంవత్సరం బ్యాంక్ ఎకౌంటు ఉపయోగించడం వల్ల,భీమా సదుపాయం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చెన్న అప్పల రాజు,చెన్న నరసింగ రావు, ఇంటి సత్యరాజు, మాజీ సర్పంచ్ చెన్న ఈశ్వరమ్మ,పిల్ల సూర్యనారాయణ, డి.పి.జే.ఎస్. వెంకట రత్నం,ఎస్. శేఖర్,మల్లరాపు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతవాకలో ఫ్లై ఓవర్ నిర్మించండి

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టండి : వార్వా నివాస్

విశాలాంధ్ర-పీఎం పాలెం: హనుమంతవాక నుండి మద్దిలపాలెం వరకు ఫ్లైఓవర్ వెంటనే నిర్మించాలని, మద్దిలపాలెం వద్ద సబ్ వే నిర్మించాలని మరియు నగరంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ వార్వా నివాస్ గురువారం హనుమంతవాక జంక్షన్లో నిరసనగా ప్రదర్శన నిర్వహించారు. నగర జనాభా 20 లక్షలు దాటింది, శ్రీకాకుళం విజయనగరం ప్రాంతాల నుండి అలాగే ఒరిస్సా ఛత్తీస్గఢ్ వంటి రాష్ట్రాల నుండి విశాఖ వచ్చే వారికి హనుమంతవాక ముఖద్వారం. హనుమంతవాక నుండి సిటీ వచ్చేవారికి నిత్యం ట్రాఫిక్ జాములు నరకయాతనకు గురిచేస్తున్నాయి. టూరిస్ట్ ప్రదేశాలు, మెడికల్ ఆసుపత్రిలు, రాబోతున్న విమానాశ్రయం వీటన్నిటికీ హనుమంతవాక జంక్షన్ కీలక మార్గం. కాబట్టి హనుమంతవాక నుండి మద్దిలపాలెం వరకు ఫ్లైఓవర్ వెంటనే నిర్మిస్తే ట్రాఫిక్ కొంతవరకు డైవర్ట్ అవుతుంది. వాహనాలు నడపడానికి సులువు అవుతుంది. ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయి. కొన్ని దశాబ్దాలు పట్టే మెట్రో నిర్మాణంతో ఈ ఫ్లై ఓవర్ ను లింకు పెట్టకుండా, దీని నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి. అలాగే మద్దిలపాలెం వద్ద సబ్వే కూడా వెంటనే నిర్మించాలి. నగరంలో ఫుట్ పాతులు, సర్వీస్ రోడ్లు, పార్కింగ్ స్థలాలు లేక ప్రజలు అనేక అవస్థలకు గురవుతున్నారు. ప్రజల అవసరాలకు తగిన ట్లుగా వీటి నిర్మాణం జరగాలి. స్పీడ్ బ్రేకర్స్ పై మార్కింగ్స్ వేయాలి. ఈ అంశాల్ని జీవీఎంసీ చేపట్టాలి. ఎంతో ముఖ్యమైన ఈ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని, దీనికి తగినట్లుగా ప్రతిపాదనలను ప్రతిపాదనలను జీవీఎంసీ వారు రాష్ట్ర ప్రభుత్వానికి వంపించాలని అలాగే ఈ సమస్య సాధన కోసం పుర ప్రజలు సహకరించాలని లని వార్వానివాస్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ డిమాండ్లపై సంఘ సభ్యులు పెద్దపెట్టున నినాదాలు ఇచ్చారు. రోడ్డున పోతున్న వందలాది మంది ప్రజల దృష్టిని ఈ నిరసన ప్రదర్శన ఆకర్షించింది. వార్వా నివాస్ ఈ విషయంలో తీసుకున్న చొరవను వారు అభినందించారు. వారిలో కొంతమంది ఈప్రదర్శనలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బి బి గణేష్, ప్రధాన కార్యదర్శి, వార్వా, ఎన్ ప్రకాష్ రావు అధ్యక్షులు, వార్వా, పిట్టా నారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి, నివాస్, జి వెంకటరమణ, జోన్ కార్యదర్శి, సింహాద్రి రావు, విశాలాక్షి నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, జిఎస్ఎన్ రాజు, తులసిరాం, అరిలోవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డి ఈ వో కి అభినందనలు

విశాలాంధ్ర-విశాఖ సిటీ : గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేట్ పాఠశాలల సంఘం జిప్సా సభ్యులు విశాఖపట్నం జిల్లా విద్యాశాఖాధికారి యన్ ప్రేమ కుమార్ కి ఆయన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాల ల కు సంబందించిన వలు సమస్యలు పై చర్చించారు. 10వ పరీక్షల్లో ప్రైవేట్ విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. డి ఈ ఓ ని కలిసిన వారిలో జిప్సా గౌ అధ్యక్షులు పి భాస్కరరావు, అధ్యక్షుడు బి శ్రీనివాస్,సెక్రటరీ యస్ షణ్ముఖ రావు, ట్రెజరర్ యమ్ బాబురావు, సభ్యులు రమేష్‌నాయుడు, మురళీ సుందర్, మౌళి తదితరులు న్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-ఆనందపురం : ఆనందపురం సబ్ స్టేషన్ 33/11 కె వి. మరమ్మత్తులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆనందపురం ఏఈ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆనందపురం, వేములవలస ,ఎల్వి పాలెం, పాలవలస, గుడిలోవ, ఐటి బి పి ,పందలపాక, పొడుగుపాలెం, చందక , గొట్టిపల్లి, జగన్నాధపురం, వెంకటాపురం, గిడిజాల, బాకూరుపాలెం ,మిందివానిపాలెం, గుమ్మడివానిపాలెం,తదితర ప్రాంతాలలో గృహ, వ్యవసాయ, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతకు పెద్దపీట
కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: జిల్లాలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం లో హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ పిఎంఎవై లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనంగా ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.. ఎస్సి, బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పి.ఎం.ఎ.వై అర్బన్, గ్రామీణ క్రింద ఒకటి, రెండు ఆప్షన్ లో 24696 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 8619 మంది లబ్ధిదారులకు 43.40 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారని చెప్పారు. ఈ నెల 15వ తేదీ నుండి 23 వ తేదీ వరకు లబ్ధిదారులకు అవగాహన కల్పించి, లబ్ధిదారు వివరాలను మొబైల్ యాప్ నందు డేటా అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 7,750 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేసే విధంగా ఇప్పటి నుంచే వేగవంతం చేయాలని, తగిన కార్యాచరణ రూపొందించుకొని నాణ్యతకు పెద్దపీట వేస్తూ పనులను సాగించాలని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, డీఈలు సూర్యారావు, నారాయణ ప్రసాద్, లేఅవుట్ ఇన్‌ఛార్జిలుగా వ్యవహరిస్తున్న ఏడీసీలు రమణమూర్తి, వర్మ, సోమనారాయణ, యూసీడీ పీడీ సత్యవేణి, డీసీవో ప్రవీణ, ఎస్.డి.సి.లు శేష శైలజ, సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: విశాఖ పట్టణం కలెక్టరేట్లో కవయిత్రి, మొల్ల రామాయణం రచయిత్రి అయిన ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు గురువారం జరిగాయి. కుమ్మరి శాలివాహన సంఘం డైరెక్టర్ చిరంజీవులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె జీవిత విశేషాలను గుర్తు చేసుకున్నారు. మొల్ల రచనా శైలి సరళమైనదని, ఆమె జీవితం అనుసరణీయమైనదని ప్రశంసించారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి బి. శ్రీదేవి, కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు, అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ ఎస్.ఎస్.టి.ఎల్ అండ్ డి.ఆర్.డి ఓ లో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సంస్థ డైరెక్టర్ డాక్టర్. అబ్రహం వర్గీస్ పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఫర్ ఆల్ ఉమెన్ అండ్ గర్ల్స్: రైట్స్, ఈక్వాలిటీ అండ్ ఎంపవర్మెంట్" అన్నది 2025 మహిళా దినోత్సవ థీమ్. పనిచేసే వయసున్న మహిళల్లో సగం మంది మాత్రమే ప్రపంచ కార్మిక శక్తికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఐక్యరాజ్య సమితి గణాంకాలు చెబుతున్నాయన్నారు.సామాజికంగాను, రాజకీయాల్లోనూ, ఆర్థిక రంగంలోనూ మహిళలు ఎంత మేరకు ఎదిగారో తెలుసుకుని, వేడుక చేసుకునే రోజుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం మారిపోయింది.వాస్తవంగా.. కొనసాగుతున్న అసమానతలపై అవగాహన పెంచేందుకు ధర్నాలు, నిరసనలు నిర్వహించటం ఈ దినోత్సవం వెనుక ఉన్న కారణం. నేడు మహిళ అన్నీ రంగాల్లో ముందు ఉన్నారన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న నారీమణులను సత్కరించారు.

బోర్డు సమావేశంలో పాల్గొన్న ఏయు వీసీ

విశాలాంధ్ర-విశాఖపట్నం : రాష్ట్రస్థాయి లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్న బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోర్డు మీటింగ్ లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ పాల్గొన్నారు. ఆన్లైన్ విధానంలో నిర్వహించిన ఈ సమావేశంలో సిలబస్ మార్పులు, నూతన సటెక్ట్స్ లు చేర్చడం, మార్కుల విధానాల్లో మార్పు తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థులు ప్రయోగశాలలో సమయం గడిపే విధంగా తగిన ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని వైస్ ఛాన్స్ ఆచార్య రాజశేఖర్ సూచించారు. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగశాల సంబంధిత జ్ఞానాన్ని కూడా అందే విధంగా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

ఘనంగా ఫేర్వెల్ పార్టీ

ప్రథమ స్వచ్ఛంద సంస్థ సేవల ప్రశంసనీయం :హెచ్ఎం పట్నాయక్

విశాలాంధ్ర -ఆనందపురం: ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ 10వ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. అనందపురం హై స్కూల్ ఓపెన్ 10వ తరగతిలో సుమారు 164 మంది విద్యార్థులు 16 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు వారు అందరూ ఒక చోట చేరి తరగతులు ముగింపు దశకు వచ్చిన సందర్భంగా ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కేఆర్ కే పట్నాయక్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ విద్యార్థులకు ప్రథమ స్వచ్ఛంద సేవా చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఉచితంగా ఆన్లైన్ తరగతులతో పాటు పాఠశాలల్లో ,గ్రామాలలో తరగతులు నిర్వహించి విద్యాభివృద్ధికి దోహదపడ్డాదన్నారు. విద్యార్థులకు ఉచిత బోధనతోపాటు, ఆన్లైన్ తరగతులను కూడా నిర్వహిస్తుందన్నారు. ఇక్కడ పాఠశాల విద్యార్థులను దత్తత తీసుకొని పలు ప్రోత్సాక కార్యక్రమాలు చేపడుతుందని వీటిని సద్వినియోపరుచుకోవాలి అన్నారు. రానున్న పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రథమ స్వచ్ఛంద సంస్థ సీనియర్ ట్రైనింగ్ అసోసియేట్ అనురాధ మాట్లాడుతూ ప్రథమ స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యలో డ్రాప్ అవుట్ అయినా వారిని గుర్తించి వారికి విద్యను అందించి వారి ఆర్థిక అభివృద్ధికి టైలరింగ్ ,కంప్యూటర్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రథమ సీనియర్ ట్రైనింగ్ అసోసియేట్ అరుణ, రాష్ట్ర కోఆర్డినేటర్ కొండలరావు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

శ్రీ ముత్యమాంబను దర్శించుకున్న కార్పొరేటర్ ముమ్మన

విశాలాంధ్ర-పెందుర్తి : వేపగుంట గ్రామ ఆరాధ్యదేవత కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి శ్రీ ముత్యమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బిజెపి నేత జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని అమ్మవారికి పంచామృతాభిషేక, విశేష కుంకుమ పూజలు చేశారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మవారి దయ,కరుణాకటాక్షాలుతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు,అమ్మవారి ప్రాంగణంలో అలంకరించిన నారికేళాలతో అలంకరణ,అమ్మవారి బాదంపప్పుతో ఏర్పాటు చేసిన గజమాల ఆకర్షణగా నిలిచాయి,కార్యక్రమంలో జీవీఎంసీ 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు,(చినముషీడివాడ మండలం)బిజెపి 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్,మాజీ సింహాచలం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సూరిశెట్టి సూరిబాబు,మూత్తా నాయుడు,అంగటి సూరిబాబు,బొడ్డు దేముడుబాబు, కంచిబోయిన వెంకటసంతోష్,గంట్ల అప్పారావు, సత్యానంద్, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు అదనంగా ఆర్థిక సాయం



విశాలాంధ్ర-పద్మనాభం : పద్మనాభం మండలం హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏఈ పద్మ తెలిపిన వివరాల మేరకు రాష్ట్రంలోని 2024 డిసెంబర్ 10 వరకు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం అదనంగా సబ్సిడీ ను ఇస్తున్నట్లు తెలియజేశారు. గతంలో సొంత స్థలంలో గాని ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో గాని నిర్మాణం చేపడుతున్న ఇళ్లకు సుమారు లక్ష 80 వేల రూపాయలు ఆర్థిక సాయం వచ్చేదని, కొంతమంది ఇళ్లను పూర్తిచేసుకుని నివాసం ఉంటున్న, మరి కొంతమంది వారి ఆర్థిక పరిస్థితి రీత్యా నిర్మాణంలోని వివిధ దశల్లో ఆగిపోయి ఉన్నందున ప్రభుత్వం మరికొంత ఆర్థిక చేయూతనివ్వాలని ఉద్దేశంతో అదనంగా ఎస్సీ,బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75 వేలు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. పద్మనాభం మండలంలో సొంత స్థలంలో గాని,ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో గాని సుమారు 2487 ఇల్లు మంజూరుకాగా, వాటిలో1233 ఇల్లు పూర్తయిన వని,1254 వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని తెలియజేశారు. వీటికి అదనపు ఆర్థిక సహాయం ప్రభుత్వం చేయనున్నట్లు తెలియజేశారు. సుమారు 370 ఇల్లు తాము పూర్తిగా నిర్మాణం చేయలేమని తెలియజేసినందు వల్ల వాటిని రద్దు చేసినట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఏఈ పద్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ లబ్ధిదారులతోపాటు వర్క్ ఇన్స్పెక్టర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ కన్నా



విశాలాంధ్ర-పెందుర్తి: జీవీఎంసీ 93వ శ్రీనివాస్ నగర్ మెయిన్ రోడ్డు నుండి గొల్ల నారాయణపురం వెళ్లే ప్రధాన రహదారి కుడివైపు రెడ్డి గారి ఇంటి నుండి చిన్ని ఇంటి మీదుగా పాత సంత పక్కనుండి సుఖదేవ్ బంకు యజమాని ఇంటి నుండి కర్రి పైడిరాజు వీధి వరకు రూ. 19 లక్షల85 వేలతో సీసీ రోడ్లు సీసీ కాలువలు పనులను స్థానిక కార్పోరేటర్ రాపర్తి కన్నా గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో 93 వార్డు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పైడిరాజు. స్థానిక కాలనీవాసులు శేఖరు. బాబ్జి. మాజీ ఉపసర్పంచ్ జీ మహేష్. భాస్కర్ రావు, ఏఈ కుసుమ. వర్క్ ఇన్స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

నిద్ర సమీక్ష నిర్వహించిన యూ గొవ్, అమెజాన్ అలెక్స

విశాలాంధ్ర-విశాఖపట్నం: ప్రపంచ నిద్ర దినోత్సవానికి ముందస్తుగా, 10 నగరాల్లోని భారతీయ నివాసాల్లో నిద్రకు సంబంధించిన దినచర్య అలవాట్లను అర్థం చేసుకునేందుకు యూ గొవ్, అమెజాన్ అలెక్స నిర్వహించిన ఒక సమీక్షకు సంబంధించిన అంశాలను విడుదల చేశాయి. స్థిరమైన నిద్ర వేళల్ని దినచర్యలో భాగంగా అనుసరించనప్పుడు తాము నిద్రసంబంధిత సమస్యలను ఎదుర్కొన్నామని సమీక్షకు స్పందించిన వారిలో 53% మంది తెలియజేశారని సర్వే సూచిస్తోంది. పెద్దలు నిద్రవేళకు సంబంధించిన దినచర్యలను చురుకుగా అనుసరిస్తారని అధ్యయనం మరింత అంచనా వేస్తుంది-సమీక్షకు స్పందించిన వారిలో 54 శాతం మంది సాధారణ నిద్ర దినచర్యను అనుసరించినప్పుడు నిద్రలో గణనీయమైన మెరుగుదలను చూశారు. యూ గోవ్, అమెజాన్ అలెక్సా సమీక్షకు స్పందించిన వారిలో 52% మంది స్థిరమైన నిద్రవేళను, నిద్రకు ముందు కొన్ని అలవాట్లను అనుసరిస్తున్నారు.

ఏసీ ఉత్పత్తి, ఇంజెక్షన్ మోల్డింగ్ యూనిట్లతో హైయర్ విస్తరణ

విశాలాంధ్ర-విశాఖపట్నం: వరుసగా 16 సంవత్సరాలు నెం. 1 గ్లోబల్ మేజర్ అప్లయెన్సెస్ బ్రాండ్ అయిన హైయర్ అప్లయెన్సెస్ ఇండియా తన ఎసి తయారీని గ్రౌండ్ బ్రేకింగ్ సామర్థ్యాలతో విస్తరించింది. గ్రేటర్ నోయిడా ప్లాంట్లో కొత్త ఇంజెక్షన్ మోల్డింగ్ సదుపాయాన్ని ప్రారంభించింది. భారత దేశంలోని ప్రముఖ గృహోపకరణాల తయారీదారులలో ఒకటైన ఈ అభివృద్ధి "మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ఇండియా" చొరవను బలోపేతం చేసే దిశగా మరొక అడుగు ముందుకు వేసింది.ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ అనురాగ్ యాదవ్, గ్రేటర్ నోయిడా అథారిటీ సీఈఓ రవికుమార్ ఎన్జీ సమక్షంలో గౌరవ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్, హైయర్ అప్లయెన్సెస్ ఇండియా అధ్యక్షుడు ఎన్ఎస్ సతీష్ భూమిపూజ చేశారు.'మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ఇండియా', స్థానిక తయారీని బలోపేతం చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, దేశ ఆర్థిక వృద్ధికి ఊతమివ్వడం వంటి అంశాల్లో హైయర్ నిబద్ధతను ఈ మైలురాయి పునరుద్ఘాటించింది. ఈ కొత్త సౌకర్యాలకు హైయర్ గణనీయమైన పెట్టుబడులకు కట్టుబడి ఉంది. 2024-2028 మధ్య, హైయర్ రూ.1,000 కోట్లకు పైగా అదనపు పెట్టుబడులు పెడుతుంది.

టొయోటా నుంచి హైలక్స్ బ్లాక్ ఎడిషన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విశాఖపట్నం: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) నేడు భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు మరియు రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడినదని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా చెప్పారు. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దృఢత్వం,శక్తి మరియు పనితీరును నిలుపుకుంటూ దూకుడు మరియు అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్ను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. హైలక్స్ బ్లాక్ ఎడిషన్ టొయోటా యొక్క ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రతా లక్షణాలు, అత్యుత్తమ-తరగతి సౌకర్యం హైలక్స్ బ్లాక్ ఎడిషన్ను దాని విభాగంలో ప్రత్యేకంగా నిలిపాయన్నారు.

హోలీ సందర్భంగా అమెజాన్ డాట్ ఇన్ లో ప్రత్యేక స్టోర్

విశాలాంధ్ర-విశాఖపట్నం: రానున్న హోలీ పండుగ సందర్భంగా ప్రత్యేకమైన స్టోర్ను అందుబాటులోకి తీసుకువచ్చి నట్టు అమెజాన్ డాట్ ఇన్ ప్రతినిధి వెల్లడించారు. హెర్బల్ రంగులు, పిచికారీలు, వాటర్ బెలూన్లు, ఫ్యాషన్, బ్యూటీ, హోమ్ డెకార్, టెక్ మరియు ఇంకా ఎన్నో హోలీ అవసరాల పై 50 శాతం వరకు రాయితీ అందిస్తున్నామన్నారు. ఎక్స్ ఛేంజ్ ఆఫర్లు, బ్యాంకు డిస్కౌంట్లు, అమేజాన్ పే లేటర్, నో కాస్ట్ ఈఎంఐ ఇంకా ఎన్నో ప్రయోజనాలు అందిస్తున్నామన్నారు. ప్రైమ్ సభ్యులు వేగవంతమైన, ఉచిత అదే రోజు డెలివరీలను 10 లక్షల ఉత్పత్తులు పై 40 లక్షల ఉత్పత్తుల పై మరుసటి రోజు డెలివరీ లభిస్తుందన్నారు. హోలీ షాపింగ్ స్ప్రీని అమేజాన్ ఇండియా వారి హోలీ స్టోర్ తో చాలా రాయితీలు ఉన్నాయి అన్నారు. సమగ్రమైన ఉత్పత్తుల ఎంపికతో ఇప్పుడు లైవ్ లో ఉందని చెప్పారు.

సాంసంగ్ గెలాక్సీ బుక్5 సిరీస్ పిసి ల విడుదల

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, ఈరోజు దాని తాజా ఏఐ -పవర్డ్ పిసి శ్రేణి - గెలాక్సీ బుక్ 5 ప్రో , గెలాక్సీ బుక్ 5 ప్రో 360 మరియు గెలాక్సీ బుక్ 5 360- ని విడుదల చేసినట్లు వెల్లడించింది. కొత్త శ్రేణి ఏఐ పిసి లు గెలాక్సీ ఏఐ యొక్క శక్తిని మైక్రోసాఫ్ట్ యొక్క కో పైలట్ ప్లస్ పిసి అనుభవంతో మిళితం చేస్తాయి. ఇది సజావుగా ఉత్పాదకత, సృజనాత్మకత మరియు తెలివైన వర్క్ఫ్లోలను నిర్ధారిస్తుంది. ఏఐ యొక్క శక్తి గెలాక్సీ బుక్5 సిరీస్ మొదటిసారిగా ఏఐ తో వస్తుంది. కొత్త సిరీస్లో ఏఐ సెలెక్ట్ మరియు ఫోటో రీమాస్టర్ వంటి గెలాక్సీ ఏఐ ఫీచర్లతో పాటు ఏఐ కంప్యూటింగ్ కోసం న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్ ఉంది. గెలాక్సీ స్మార్ట్ఫోన్లలో గూగుల్ తో సర్కిల్ టు సెర్చ్ లాంటి ఫీచర్ అయిన ఏఐ సెలెక్ట్, ఒకే క్లిక్తో తక్షణ శోధన మరియు సమాచారాన్ని సంగ్రహించడానికి వీలు కల్పిస్తుంది. ఫోటో రీమాస్టర్ ఏఐ -ఆధారిత స్పష్టత మరియు షార్ప్నెస్తో చిత్రాలను మెరుగుపరుస్తుంది. అసాధారణ పనితీరు గెలాక్సీ బుక్5 సిరీస్ ఇంటెల్ కోర్ అల్ట్రా ప్రాసెసర్ల (సిరీస్ 2) ద్వారా శక్తిని పొందుతుంది. భారీ బ్యాటరీ లైఫ్ గెలాక్సీ బుక్5 సిరీస్ శ్రేణి సూపర్-ఫాస్ట్ ఛార్జింగ్తో 25 గంటల వరకు బ్యాటరీ లైఫ్తో చాలా మెరుగైన బ్యాటరీని అందిస్తుంది. గెలాక్సీ బుక్5 ప్రో 30 నిమిషాల్లో 41 శాతం ఛార్జ్ను చేరుకోగలదు.

మొల్ల 585వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తగరపువలస : తాటితూరు గ్రామం శాలివాహన యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో భారతదేశ తొలి తెలుగు మహిళ కవిత్రి మొల్ల 585వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ తాటిపూడి తారకేశ్వరి శాలువాహన యువజన సేవా సంఘం జనరల్ సెక్రటరీ తాటిపూడి త్రినాథ్ , సభ్యులు తాటిపూడి పైడ్రాజు , ఊశెట్టి అప్పల రాము , ఎర్రి బాబు తాటిపూడి సాయి కిరణ్ , మహిళా సభ్యులు తాటిపూడి వెంకటలక్ష్మి దివ్య, ధనలక్ష్మి, గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

తలారివానిపాలెం రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి డబల్ రోడ్డు వెయ్యాలి

కూటమి నాయకులు డిఆర్ఎం కి వినతి

విశాలాంధ్ర-గాజువాక: ఈస్ట్ కోస్ట్ డివిజనల్ రైల్వే మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న లలిత్ బోరా ని అగనంపూడి కుటమి నాయకులు కలిసి దుస్సలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లలిత్ బోరా కి అగనంపూడి ప్రాంత రైల్వే సమస్యలపై జీవీఎంసీ 85 వార్డు 88 వార్డు అనుసంధానంగా తలారివానిపాలెం రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నాలుగు అడుగుల ఎత్తులో ఉన్నది 88వ వార్డులో వాంబే, టీడ్కో, రాజీవ్ గృహకల్ప, ఎన్టీఆర్ గృహాలు మరియు మంగళపాలెం, సంధ్యానగర్, దువ్వాడ సెక్టర్ టు గృహ నివాసకులు సుమారు 60 వేల మంది ఉంటారని వారు 85 వార్డులో ఉన్న అగనంపూడి లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి విద్యార్థులు అగనంపూడి లో ఉన్న 100 పలకల ఏరియా ఆసుపత్రికి వైద్యం గురించి బ్యాంకులకు పోస్ట్ ఆఫీస్ కి విద్యుత్ కార్యాలయమునకు బుధవార సంతకి నాలుగు అడుగుల ఎత్తు ఉన్న తలారి వారి పాలెం బ్రిడ్జి నుండి సైకిల్ మీద నడకబాటలో వస్తుంటారన్నారు. వారు ఆటోల మీద కాలి నడక న అగనంపూడి రావాలంటే దువ్వాడ రైల్వే స్టేషన్ తిరిగి కిలోమీటర్లు తిరిగి రావాల్సి ఉంటుంది. కావున వారు అగనంపూడి వారి కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు ఆటోలు కార్లు అంబులెన్స్ రాకపోకలకు సౌకర్యంగా తలారువాని పాలెం రైల్వే అండర్ బ్రిడ్జి డబల్ రోడ్డు వేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అగనంపూడి కూటమి నాయకులు డీఆర్ఎంకు వినతిపత్రం అందజేశారు. దీనికి డిఆర్ఎం లలిత్ బోరా సానుకూలంగా స్పందించి త్వరలో రైల్వే ఇంజనీర్స్ ని పంపించి సర్వే చేసి తలారివాని పాలెంరైల్వే ట్రాక్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి రోడ్లు వేయుటకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డిఆర్ఎం ని ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ బిజెపి నాయకులు కొప్పల రామ్ కుమార్ కోసూరి తాతారావు జనసేన పార్టీ నాయకులు మోటూరి వెంకటరమణ విందుల నారాయణరావు టిడిపి నాయకులు బందారు చందు రమేష్ వలక అచ్యుత్ పాల్గొన్నారు.

విద్యార్థుల మెస్సులను పరిశీలించిన వైస్ ఛాన్సలర్

ఉదయం విద్యార్థులతో కలిసి టిఫిన్ తిన్న వీసీ

పరిశుభ్రతకు, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి ఆదేశం

సత్వరం చర్యలకు ఉపక్రమించిన అధికారులు

విశాలాంధ్ర-విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాయం విద్యార్థుల మెస్ లను ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ట్స్ కళాశాల పరిధిలోని మెస్ లను ఆయన పరిశీలించి విద్యార్థులతో కలిసి అక్కడే అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, మెనూ అమలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. ప్రధానంగా వాష్ బేసిన్ కు వెళ్లే మార్గం పరిశుభ్రంగా లేదని దీన్ని తరచూ శుభ్రం చేయాలని సంబంధించిన సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఆహార పదార్థాలు వండి సిద్ధం చేసే వంటశాల సైతం పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. విద్యార్థులు కూర్చునే టేబుల్ కి సంబంధించిన కుర్చీలు కొన్ని చోట్ల విరిగి ఉండటం ఆయన దృష్టికి వచ్చింది. వీటిని వెంటనే మార్పు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను మరింత పెంచాలని సూచించారు. మెస్సులలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పెంపొందించడంలో, పర్యవేక్షణలో విద్యార్థులను సైతం భాగస్వాములు చేస్తామని, తక్షణం దానిని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. నిన్న రాత్రి భోజన నాణ్యత బాగోలేదంటూ విద్యార్థులు ఏయు మెయిన్ గేటు వద్ద ధర్నా చేశారు. దీంతో వెంటనే స్పందించిన వైస్ ఛాన్సలర్ ఉదయాన్నే చర్యలకు ఉపక్రమించారు. విద్యార్థుల మెస్ లను సందర్శించి అక్కడ ఆహార నాణ్యతను తనిఖీ చేసి సిబ్బందికి తగిన ఆదేశాలను ఇచ్చారు. ఇకపై నిరంతరం హాస్టల్ మెస్ లపై పర్యవేక్షణ ఉంటుందని వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ ఈ సందర్భంగా తెలిపారు. మధ్యాహ్న భోజన సమయంలో వైస్ ఛాన్సలర్ మరొక మెస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, భోజన నాణ్యత పరిశీలించారు. అనంతరం సాయంత్రం విద్యార్థులతో అకాడమిక్ సెనేట్ మందిరంలో సమావేశం అయ్యారు. హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థులతో చర్చించి వారి నుంచి సమగ్ర వివరాలను తీసుకున్నారు. విద్యార్థులు తమ సమస్యలను వీసీ దృష్టికి తీసుకువెళ్లారు. ఏయూ వీసీ ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయం డిస్పెన్సరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అందిస్తున్న సేవలు, వసతులు తదితర అంశాలపై ఆయన ప్రత్యక్షంగా పరిశీలన చేశారు.

భూముల క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : అభ్యంతరం కాని అనధికారిక ఆక్రమణలు, నివాసయోగ్యమైన కట్టడాల క్రమబద్ధీకరణపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి సత్వర చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ ఇటీవల తీసుకొచ్చిన జీవో నెం.30 తాలూక ఉద్దేశాలను, ఆవశ్యకతలను ప్రజలకు తెలియపరచాలని, పూర్తి సహకారం అందించాలని సూచించారు. జీవో ప్రకారం 15.10.2019 తేదీకి ముందు జరిగిన ఆక్రమణలను పరిగణనలోకి తీసుకొని ప్రక్రియలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. గురువారం ఉదయం, మధ్యాహ్నం కలెక్టరేట్ మీటింగు హాలులో వేర్వేరుగా జరిగిన విశాఖపట్టణం, భీమిలి రెవెన్యూ డివిజన్ల కాన్ఫరెన్స్ లలో ఈ మేరకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి.శ్రీలేఖ, సంగీత్ మాధుర్, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, సర్వే శాఖ ఏడీ సూర్యారావులతో కలిసి వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులు, పీజీఆర్ఎస్ వేదికగా వచ్చిన వినతుల పరిష్కారంలో చొరవ చూపాలని, వివిధ సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చే సామాన్యుల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించాలని, సత్వర సేవలందిస్తూ అండగా నిలవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అందిస్తున్న సేవలపై సానుకూల వైఖరి వచ్చేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో సేవలందించాలని సూచించారు. కార్యాలయాలకు వచ్చే ప్రజతో మర్యాదగా ఉండాలని, కూర్చోబెట్టి మాట్లాడాలని, వారి సమస్యలను సావధానంగా వినాలని హితవు పలికారు. వారి సంతృప్తే కొలమానంగా రెవెన్యూ సిబ్బంది పనితీరును అంచనా వేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రీ సర్వే, మ్యుటేషన్ల ప్రక్రియలో పారదర్శకత లోపించకుండా పని చేయాలని చెప్పారు. భూముల క్రమబద్ధీకరణ విషయంలో చురుగ్గా వ్యవహరించాలని, ఆక్రమణల తాలూక వివరాలను ప్రతి సచివాలయం పరిధిలో ప్రదర్శించాలని ఆదేశించారు. భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఏప్రిల్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. జీవో నెం.301 ప్రకారం గాజువాక పరిధిలోని భూముల క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు, నిర్దేశాలకు అనుగుణంగా ప్రతి అధికారీ పని చేయాలని, ప్రజా సేవలో మరింత నాణ్యత కనిపించేలా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విశాఖ, భీమిలి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహశీల్దార్లు, డీటీలు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

గాజువాక పీ హెచ్ సీ లో గ్లకోమా వారోత్సవాలు

విశాలాంధ్ర-గాజువాక : గాజువాక ఆరోగ్య కేంద్రం లో గురువారం గ్లకోమా వారోత్సవాలు నిర్వహించారు. గ్లకోమా(నీటి కాసుల) జబ్బు లక్షణాలు, చేయవలసిన పరీక్షలు, నియంత్రణ కోసం ప్రజలందరికీ అవగాహన కార్యక్రమం చేపట్టారు. జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే సూక్తిని ప్రజలలో నింపి కంటి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా గాజువాక పిహెచ్ వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ తెలిపారు. కంటి వైద్య అధికారి సరళ ధనలక్ష్మి మాట్లాడుతూ గ్లకోమా అనేది కంటికి సంబంధించిన వ్యాధి అని, కంటి లోపల పీడనం పెరిగి కంటి నరం చచ్చుపడిపోయి నెమ్మదిగా కంటిచూపు తగ్గిపోతుంది అని ఆమె అన్నారు. ప్రాథమికంగా 40 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు తరచు కంటి అద్దాలు మార్చడం, తరచు తలనొప్పి, కంటిలో ఎరుపు, వాంతులు రావడం, కంటి గుడ్డు నొప్పిగా, వెలుతురు చుట్టూ రంగుల వలయాలు ఏర్పడడం ప్రాథమిక లక్షణాలు అని గ్లకోమా నివారణలో భాగంగా 35 నుండి 40 సంవత్సరాలు వయసు గల ప్రతి ఒక్కరు, స్టెరాయిడ్ మందులు అధికంగా వాడేవారు, మధుమేహం, రక్త పోటు ఉన్నవారు, గతంలో కనుగుడ్డు పై గాయం అయిన వారు, రక్త సంబంధీకులలో ఎవరైనా గ్లకోమాతో బాధపడేవారు ఉంటే అటువంటి వారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీ హెచ్ ఓ నాగ అప్పారావు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు

విశాలాంధ్ర-పెందుర్తి: సిపిఎం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల దగ్గరికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలు గురువారం జీవీఎంసీ 92 వ వార్డు బంటా కాలనీ చైతన్య నగర్ లో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బి. పద్మ, జిల్లా నాయకులు బి. రమణి, జోన్ నాయకులు వెంకటలక్ష్మి, రమణమ్మ , సత్యవతి, పార్వతి తదితరులు పాల్గొని చైతన్య నగర్ లో ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ ఏరియా అంతా కొండ ప్రాంతం, కొండమీద వెళ్లడానికి మెట్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని చిన్నపిల్లలు, ముసలి వాళ్లు, గర్భిణీ స్త్రీలు ఏ చిన్న పనికి అయినా కొండ దిగి రావాల్సిందేనని గుర్తించారు. మెట్లు సౌకర్యం లేక అక్కడ ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని,కరెంటు స్తంభం లేకపోవడం వల్ల చీకటిలో కొండ మీదకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఉన్న లైట్లు కూడా సరిగ్గా వెలగడం లేదని, రోడ్లు సౌకర్యం కూడా సరిగ్గా లేదని, మంచి నీళ్లు కొండమీదికి సరిగ్గా రావడం లేదని తెలిపారు. ఎన్నో సంవత్సరాలగా నివాసం ఉంటున్నప్పటికీ మౌలిక వసతులుతో పాటు పట్టాలు లేని పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించవలసిందిగా డిమాండ్ చేశారు. పరిష్కారం చేయకపోతే ఉద్యమం చేస్తామని సిపిఎం పార్టీ నాయకులు హెచ్చరిక చేశారు.

...

చంద్రంపాలెం ఉన్నత పాఠశాలను సందర్శించిన యువ నాయకుడు గంటా రవితేజ

విశాలాంధ్ర-పీఎం పాలెం/కొమ్మాది: భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో యువ నాయకుడు గంటా రవితేజ మధురవాడ చంద్రంపాలెం జిల్లా ఉన్నత పాఠశాలను గురువారం సా,, సందర్శించారు. ఈమధ్య పలుమార్లు విద్యార్థుల మధ్య క్రమశిక్షణ లోపంతో జరుగుచున్న సంఘటనలు,ముఖ్య సమస్యలైన పాఠశాల మైదానం, భూగర్భ డ్రైనేజీ లోపం వల్ల వర్షం పడితే ముంచెత్తుతున్న నీటి సమస్య, సీసీ కెమెరాలు అవసరం, మంచినీరు,టాయిలెట్స్.. వీటిపై ప్రధానోపాధ్యాయులు గొట్టేటి రవి ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో ఉన్న ముఖ్య సమస్యలను పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు యువ నాయకుడు గంటా రవితేజకు వివరించారు.పాఠశాలలో పాఠశాల ఆవరణంలో సమస్యలను గుర్తిస్తూ వాటి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా నమోదు చేసుకున్నారు. ఈ సమస్యలను వెంటనే శాసనసభ్యులు గంటా దృష్టికి తీసుకువెళ్తానని తెలియపరిచారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జీవన్, మొల్లి లక్ష్మణరావు, బోయి రమాదేవి, గరే గురునాథ్,కానూరి అచ్యుతరావు నమ్మి శ్రీను,మామిడి దుర్గారావు,పోతన ప్రసాద్,లోడగల జానకిరామ్,... తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి రచించిన గమ్యాన్ని ఎలా చేరుకోవాలి .. పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-పెందుర్తి: గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93, 10వ తరగతి పూర్వ విద్యార్థి ఏ రాజశేఖర్ 2019 నుండి శ్రమించి రచించిన"గమ్యాన్ని ఎలా చేరుకోవాలి" అన్న పుస్తకాన్ని జేడీ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర కన్వీనర్ కారుమూడి అను గురువారం ఆవిష్కరించారు. పాఠశాలలో జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు గ్రంథాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా రచయిత ఏ రాజశేఖర్ మాట్లాడుతూ ఒక వ్యక్తి సామాన్య స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే, జీవితంలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని, క్రమశిక్షణ, బలమైన కోరిక, సరియైన ప్రణాళిక ద్వారా ఒక స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అనేది ఈ పుస్తకం సారాంశం అని తెలిపారు. స్థితిగతులు ఎలా ఉన్నా, ఈ పోటీ ప్రపంచంలో పట్టుదలతో ఉన్నతమైన శిఖరాలకు ఎదిగే విధంగా తోడ్పడుతుందని తెలియజేశారు.పిల్లలు చాలామంది చెడు వ్యసనాలకు, మొబైల్ ఫోన్స్ కు, బానిసలై చెడిపోతున్నారని ఇలాంటి పుస్తకాలు చదవడం వల్ల పిల్లలు జీవితంలో అందరికన్నా మంచి స్థితిలో ఉండాలని ఆలోచింప చేస్తుందని తెలియపరిచారు. అనంతరం పుస్తక రచయిత రాజశేఖర్ కి అభినందనలు తెలియపరిచారు.